మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



# మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

## ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలు

గురువారం | 15 | అక్టోబర్ | 2026 | పేజీలు : 09

## ప్రజల సమస్యలపై సత్వర స్పందన

### 42 అర్జీలు స్వీకరణ


2వ పేజీలో

- అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు: ఐటీడీఏ పీఓ
- ప్రజా సమస్యలను గడువులోగా పరిష్కరించాలి అధికారులకు పీఓ ఆదేశాలు

**చింతూరు , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చిత్తపులి నరేంద్ర పడాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి

## జీవీఎంసీ రెండో సాధారణ ఎన్నికలు -2026కు నోటిఫికేషన్ విడుదల

- అక్టోబర్ 16 నుంచి నామినేషన్ల స్వీకరణ
- అక్టోబర్ 18 నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ
- అక్టోబర్ 19న నామినేషన్ల పరిశీలన
- జోన్‌లు, వార్డుల వారీగా రిటర్నింగ్ అధికారులు, నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వివరాలు వెల్లడి
- జీవీఎంసీ కమిషనర్, అదనపు ఎన్నికల అథారిటీ కేతన్ గార్గ్

**విశాఖపట్నం , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ రెండో సాధారణ ఎన్నికలు--2026 నిర్వహణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేసిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన అధికారిక నోటిఫికేషన్ ప్రకారం, అక్టోబర్ 16వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని, అక్టోబర్ 18వ తేదీ నామినేషన్ల దాఖలుకు చివరి తేదీగా


2వ పేజీలో

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తక్షణమే అమలు చేయాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశాలు


2వ పేజీలో

**విశాఖపట్నం , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తక్షణమే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులకు సంబంధించిన ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లు, హోర్డింగ్‌లను వెంటనే తొలగించాలని, విగ్రహాలకు ముసుగులు వేయడంతోపాటు శిలాఫలకాలు, ఇతర ఫలకాలపై పేర్లు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు (ఎస్ఎస్‌టీ), ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణ బృందాలు (ఎంసీసీ), ఎన్నికల వ్యయ

## పలు రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే


2వ పేజీలో

**లావేరు , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** స్థానిక ఎచ్చర్ల శాసనసభ్యులు నడికుదుటి ఈశ్వరరావు బుధవారం నాడు పలురోడ్డులను ప్రారంభోత్సవం చేశారు లావేరు మండలం బుడతవలస నుంచి పాత రౌతు పేట రొంప వలస నుంచి మురుపాక అదేవిధంగా బేర్పేట నుంచి పెద్ద కొత్తపల్లి అలాగే రణస్థలం మండలం వేణుగోపాలపురం వెంకటేశ్వర కాలనీ లక్ష్మీ నగర్ కాలనీ పిట్టపాలెం బీటి రోడ్ తదితరు రోడ్లను ఘనంగా ఎమ్మెల్యేప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్డు నిర్మాణాలు అత్యంత వేగంగా

# జీవీఎంసీ రెండో సాధారణ ఎన్నికలు -2026కు నోటిఫికేషన్ విడుదల

**ఒకటి తరువాయి**

నిర్ణయిం చినట్లు తెలిపారు. అభ్యర్థులు తమ వార్డుకు కేటాయించిన సంబంధిత రిటర్నింగ్ అధికారికి నిర్ణీత గడువులోగా నామినేషన్లు సమర్పించాలని సూచించారు. ఈ నేపథ్యంలో జీవీఎంసీ పరిధిలోని జోన్‌లు, వార్డుల వారీగా రిటర్నింగ్ అధికారుల నంబర్లు, నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వివరాలను వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్: 1. నామినేషన్ల స్వీకరణ ప్రారంభం: తేదీ: 16-10-2026, శుక్రవారం. సమయం: ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు. 2. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ: 18-10-2026, ఆదివారం. సమయం: మధ్యాహ్నం 3 గంటల వరకు. 3. నామినేషన్ల పరిశీలన: తేదీ: 19-10-2026, సోమవారం. సమయం: ఉదయం 11 గంటల నుంచి. 4. అభ్యర్థిత్వ ఉపసంహరణకు చివరి తేదీ: 21-10-2026, బుధవారం. సమయం: మధ్యాహ్నం 3 గంటల వరకు. 5. పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ: తేదీ: 21-10-2026, బుధవారం. సమయం: మధ్యాహ్నం 3 గంటల వరకు. 6. పోలింగ్ నిర్వహణ: తేదీ: 28-10-2026, బుధవారం. సమయం: ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు. 7. రీపోలింగ్, అవసరమైతే: తేదీ: 29-10-2026, గురువారం. సమయం: ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు. 8. ఓట్ల లెక్కింపు: తేదీ: 30-10-2026, శుక్రవారం. సమయం: ఉదయం 8 గంటల నుంచి. జోన్‌లు, వార్డుల వారీగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు: 1. భీమిలి జోన్ (1--5 వార్డులు) కేంద్రం: భీమిలి జోనల్ కార్యాలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమీపంలో, తోట వీధి, భీమిలి. ?? రిటర్నింగ్ అధికారి నంబర్--1: 1, 2, 3 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--2: 4, 5 వార్డులు. 2. మధురవాడ జోన్ (6--12 వార్డులు) కేంద్రం: మధురవాడ జోనల్ కార్యాలయం, మెయిన్ రోడ్, మధురవాడ. రిటర్నింగ్ అధికారి నంబర్--1: 6, 7, 8, 9 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--2: 10, 11, 120 వార్డులు. 3. ఈస్ట్ జోన్ (12--29 వార్డులు) కేంద్రం: ఈస్ట్ జోన్ జోనల్ కార్యాలయం, అసిల్మెట్ట. రిటర్నింగ్ అధికారి నంబర్--1: 12, 13, 14 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--2: 15, 16, 17 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--3: 18, 19, 20 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--4: 21, 22, 23 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--5: 24, 25, 26 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--6: 27, 28, 29 వార్డులు. 4. సౌత్ జోన్ (30--45 వార్డులు) కేంద్రం: సౌత్ జోన్ జోనల్ కార్యాలయం, సూర్యాబాగ్, వెంకటేశ్వర థియేటర్ సమీపంలో. రిటర్నింగ్ అధికారి నంబర్--1: 30, 31, 32 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--2: 33, 34, 35 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--3: 36, 37, 38 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--4: 39, 40, 41 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--5: 42, 43, 44, 45 వార్డులు. 5. నార్త్ జోన్ (46--65 వార్డులు) కేంద్రం: నార్త్ జోన్ జోనల్ కార్యాలయం, మాధవధార వుడా లేఅవుట్, ఆర్‌టీఏ కార్యాలయం రోడ్, నార్త్ నియోజకవర్గ కార్యాలయం. రిటర్నింగ్ అధికారి నంబర్--1: 46, 47, 48 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--2: 49, 50, 51 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--3: 52, 53, 54 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--4: 55, 56, 57 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--5: 58, 59, 60 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--6: 61, 62, 63 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--7: 64, 65 వార్డులు. 6. వెస్ట్ జోన్ (66--82 వార్డులు) కేంద్రం: వెస్ట్ జోన్ జోనల్ కార్యాలయం, గౌరీ నగర్, ఎన్.ఏ.డి. కొత్త రోడ్డు జంక్షన్, వెస్ట్ నియోజకవర్గ కార్యాలయం. రిటర్నింగ్ అధికారి నంబర్--1: 66, 67, 68 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--2: 69, 70, 71 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--3: 72, 73, 74 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--4: 75, 76, 77 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--5: 78, 79, 80 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--6: 81, 82 వార్డులు. 7. గాజువాక జోన్ (83--101 వార్డులు) కేంద్రం: గాజువాక జోనల్ కార్యాలయం, 100 ఫీట్ రోడ్, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం--26. రిటర్నింగ్ అధికారి నంబర్--1: 83, 84, 85 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--2: 86, 87, 88 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--3: 89, 90, 91 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--4: 92, 93, 94, 95 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--5: 96, 97, 98, 99 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--6: 100, 101 వార్డులు. 8. అగనంపూడి జోన్ (102--106 వార్డులు) కేంద్రం: అగనంపూడి జోనల్ కార్యాలయం, రాజీవ్ గాంధీ కల్యాణ మండపం, పెద్దమడక, శివాలయం రోడ్, అగనంపూడి. రిటర్నింగ్ అధికారి నంబర్--1: 102, 103, 104 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--2: 105, 106 వార్డులు. 9. అనకాపల్లి జోన్ (107--112 వార్డులు) కేంద్రం: అనకాపల్లి జోనల్ కార్యాలయం, నాలుగు రోడ్ల కూడలి, అనకాపల్లి. రిటర్నింగ్ అధికారి నంబర్--1: 107, 108, 109 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--2: 110, 111, 112 వార్డులు. 10. పెందుర్తి జోన్ (113--120 వార్డులు) ంద్రం: పెందుర్తి జోనల్ కార్యాలయం, నాయుడుతోట జంక్షన్ సమీపంలో, వేపగుంట మెయిన్ రోడ్, పెందుర్తి. రిటర్నింగ్ అధికారి నంబర్--1: 113, 114, 115, 116 వార్డులు. రిటర్నింగ్ అధికారి నంబర్--2: 117, 118, 119 వార్డులు.

**అభ్యర్థులకు కమిషనర్ సూచన:**

అభ్యర్థులు తమ వార్డుకు కేటాయించిన రిటర్నింగ్ అధికారి, నామినేషన్ల స్వీకరణ కేంద్రం వివరాలను ముందుగానే తెలుసుకోవాలని జీవీఎంసీ కమిషనర్, అదనపు ఎన్నికల అథారిటీ కేతన్ గార్గ్ సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ, నిర్ణీత తేదీలు, సమయాల్లో నామినేషన్లు దాఖలు చేయాలని కమిషనర్ తెలిపారు.

# ప్రజల సమస్యలపై సత్వర స్పందన

**ఒకటి తరువాయి**

మొత్తం 42 అర్జీలను స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు ఆన్‌లైన్‌లో పంపించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించాలని, పరిష్కరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఐ టి డి ఏ కార్యాలయ సిబ్బందితోపాటు జిసిసి డివిజనల్ మేనేజర్ చింతూరు, ఏడీ పశుసంవర్ధక శాఖ, నాలుగు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సీడీపీఓలు, ఎంఈఓలు, ఎంఏఓలు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తక్షణమే అమలు చేయాలి

**ఒకటి తరువాయి**

పర్యవేక్షణ బృందాలను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్లకు సంబంధించి రూట్ మ్యాప్‌లతో కూడిన సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గత ఎన్నికల అనుభవాలు, నిర్దేశిత ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, సంబంధిత నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన అన్ని ముందస్తు ఏర్పాట్లను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు.

# పలు రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఒకటి తరువాయి**

సాధించిన ఘనత కూటమి ప్రభుత్వం దేనిని తెలిపారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారవతో అనేక రకాలైన ఐటీ కంపెనీలు మన రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని కొనియాడారు రహదారులు అభివృద్ధి జరిగితే మార్కెటింగ్ సదుపాయం వ్యవసాయ అభివృద్ధి వంటి కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు రానున్న రోజుల్లో గ్రామాలుమరింత అభివృద్ధి చెందాలంటే స్థానిక ఎన్నికల్లో కూటమి తరపున నిలబడిన నాయకులకు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ లంక శ్యామలరావ్ లావేరు మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి సురేష్ తెలుగుదేశం నాయకులు పిన్నింటి బానోజీ నాయుడు ముందు సాయి రౌతు అప్పలనాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు

## లారెన్స్ బే కాలనీలో వ్యక్తి ఆత్మహత్య.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎం.వి.పి పోలీసులు

**విశాఖపట్నం , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ):** విశాఖపట్నం సిటీ, ఎం.వి.పి పోలీస్ స్టేషన్ పరిధిలోని లారెన్స్ బే కాలనీలో నివాసం ఉంటున్న యాగ్గాల జగదీష్ (35) అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై ఎం.వి.పి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళితే, యాగ్గాల జగదీష్ హెచ్ పిసిఎల్ లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. అతనికి అధికంగా అప్పులు ఉండటంతో కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రాథమికంగా తెలిసింది. అదేవిధంగా, గతంలో వాలంటీర్ గా పనిచేస్తున్న సమయంలో ఒక యువతితో అతనికి పరిచయం ఏర్పడినట్లు, ఆ పరిచయం కొంతకాలానికి ప్రేమగా మారినట్లు సమాచారం. అనంతరం ఆ యువతికి వివాహం జరిగినప్పటికీ, జగదీష్ ఆమెతో కలిసి ఉండాలని కోరుతూ ఆమెను సంప్రదించినట్లు తెలిసింది. అయితే, అందుకు ఆమె అంగీకరించకపోవడంతో ఈ విషయమై జగదీష్ కు, ఆ యువతి భర్తకు మధ్య వివాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ వివాదానికి సంబంధించి గతంలో ఇరు పక్షాలు విశాఖపట్నం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించినట్లు తెలిసింది. ఆ సమయంలో పోలీసులు ఇరు పక్షాలకు కౌన్సెలింగ్ ఇచ్చి, యువతి ఇష్టానికి వ్యతిరేకంగా ఆమెను వేధించడం లేదా తనతో కలిసి ఉండాలని ఒత్తిడి చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దని జగదీష్ కు సూచించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఆర్థిక ఇబ్బందులు, అధిక అప్పుల భారం, గతంలో ప్రేమించిన యువతికి వివాహం కావడంతో ఏర్పడిన వ్యక్తిగత మనోవేదన వంటి అంశాలు జగదీష్ మానసిక వేదనకు గురి అయ్యి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సమాచారం అందుకున్న ఎం.వి.పి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, సూసైడ్ నోట్ తో పాటు అందుబాటులో ఉన్న ఇతర ఆధారాలను పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో సమగ్రంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరం చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# విజయనగరంలో ఆంపియర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్



**విజయనగరం , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ):** ఆంపియర్ ఈరోజు సూర్య ఆర్కేడ్ వద్ద బి కె ఆర్ ఆటో మొబైల్స్ ను ప్రారంభించడం ద్వారా విజయనగరంలో తమ వాణిజ్య, సేవా కార్యకలాపాలను మరింత విస్తృతం చేసింది. ఈ కొత్త ఆంపియర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, వినియోగదారులకు ఒకే చోట సమగ్రమైన అమ్మకాలు, సేవా అనుభవాన్ని అందించనుంది. తద్వారా ఈ ప్రాంత వినియోగదారులకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని మరింత సులభతరం చేయడంతో పాటు వాటిని మరింత చేరువ చేయనుంది. ఈ కొత్త ఎక్స్‌పీరియన్స్ సెంటర్, విభిన్న రకాల మొబిలిటీ అవసరాలు , వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా రూపొందించిన ఆంపియర్ ఎలక్ట్రిక్ స్కూటర్ పోర్ట్‌ఫోలియోను ప్రదర్శిస్తుంది.

దీనిలోహామాగ్నస్ జీమాక్స్, మాగ్నస్ నియో వంటివి ఉన్నాయి. ఈ పోర్ట్‌ఫోలియోకు ప్రధాన ఆకర్షణగా ఆంపియర్ నెక్సస్ ఈ ఎక్స్ ప్లస్ నిలుస్తుంది.హాఇది కొత్త 5 కే డబ్ల్యు శక్తివంతమైన మోటర్‌తో వస్తుంది. భారతదేశంలోని అత్యంత సవాలుతో కూడిన భూభాగాలలో తన పనితీరును ప్రదర్శిస్తూ అనేక జాతీయ, అంతర్జాతీయ రికార్డులను నెలకొల్పింది. కుటుంబాలు, డబ్బుకు తగ్గ విలువను కోరుకునే వినియోగదారుల కోసం రూపొందించిన మాగ్నస్ జీమాక్స్ రోజువారీ అవసరాలకు అనుగుణమైన సౌలభ్యం, కనెక్టెడ్ టెక్నాలజీ, అందుబాటు ధరలను సమన్వయం చేస్తుంది. అదే సమయంలో, నగరంలో సౌకర్యవంతమైన రోజువారీ సవారీపై దృష్టి సారించి మాగ్నస్ నియో రూపొందించబడింది. ఇటీవల విడుదల చేసిన ఆంపియర్ రియో వైబ్‌తో విద్యార్థులు, కళాశాలలకు వెళ్లే యువత సహా యువ రైడర్లకు కూడా తన ఉత్పత్తుల శ్రేణిని విస్తరించింది. ఆధునిక, ఇంటరాక్టివ్ రిటైల్ కేంద్రంగా రూపొందించబడిన ఈ కొత్త ఆంపియర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రయోజనాలను అర్థం చేసుకోవడానికి , సమాచారంతో కూడిన కొనుగోలు నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ప్రధాన మార్కెట్లలో ఆంపియర్ వాణిజ్య ,సేవా కార్యకలాపాలను విస్తరించడానికి, కస్టమర్లకు మరింత చేరువ చేయడానికి గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ చేస్తున్న నిరంతర ప్రయత్నంలో భాగంగా ఈ కొత్త డీలర్‌షిప్ ప్రారంభించబడింది. విజయనగరంలో ఈ తాజా ప్రారంభం, ఎలక్ట్రిక్ మొబిలిటీ మరింతగా అందుబాటులోకి తీసుకురావటానికి మరో ముందడుగును సూచిస్తుంది.

# నక్కపల్లిలో ఎస్సీడీసీ ఏర్పాటుకు ఏపీఎస్ఎస్డీసీ ఏఎం/ఎన్ఎస్ ఇండియా ఎంఓయూ

**అనకాపల్లి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) ఆర్సెలర్‌మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఏఎం/ఎన్ఎస్ ఇండియా) సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో నైపుణ్య, సామాజిక అభివృద్ధి కేంద్రం (ఎస్సీడీసీ) ఏర్పాటుకు ముందడుగు వేయడానికి ఉద్దేశపూర్వక లేఖ పై సంతకాలు చేశాయి. ఈ ప్రతిపాదిత కేంద్రం ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన వృత్తి నైపుణ్య శిక్షణను, సామాజిక జీవనోపాధి కార్యక్రమాలను సమన్వయం చేసి ఈ ప్రాంతంలో ఉపాధి, ఆదాయ అవకాశాలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏపీఎస్ఎస్డీసీ మేనేజింగ్ డైరెక్టర్ జి. గణేష్ కుమార్ మాట్లాడుతూ మత్స్యకారులు, రైతులు, స్థానిక యువత, మహిళలకు ఆచరణాత్మక శిక్షణ, జీవనోపాధి కార్యక్రమాలు, సంబంధిత ప్రభుత్వ పథకాలతో అనుసంధానం ద్వారా సహాయం అందించనున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని యువతకు ఉపాధి అవకాశాలను అందించే నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు స్థానిక ప్రజలకు చేరేలా చూడటం మా ప్రాధాన్యత. నక్కపల్లిలో ప్రతిపాదించిన ఈ కేంద్రం పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణను, జీవనోపాధి సహాయాన్ని ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. మత్స్యకారులు, రైతుల జీవనోపాధిని బలోపేతం చేయడంతో పాటు యువత, మహిళలకు కొత్త అవకాశాలను కల్పించే కార్యక్రమాన్ని అభివృద్ధి చేయడానికి ఏఎం/ ఎన్ఎస్ ఇండియాతో కలిసి పనిచేయాలని ఆశిస్తున్నాం” అని అన్నారు. ఏఎం/ఎన్ఎస్ హెచ్‌ఆర్ అండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగ డైరెక్టర్ ఆశుతోష్ టెలాంగ్ మాట్లాడుతూ నక్కపల్లి, పరిసర ప్రాంతాల ప్రజలకు ఉద్యోగాలు పొందేందుకు లేదా స్వయం ఉపాధిని ప్రారంభించేందుకు దోహదపడే శిక్షణ అందుబాటులోకి తీసుకురావడం ఈ కేంద్రం ప్రధాన లక్ష్యం చెప్పారు. మత్స్యకారులు, రైతులు తమ జీవనోపాధిని మరింత బలోపేతం చేసుకునేందుకు సహాయం పొందుతారు. మహిళలు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని చిన్న వ్యాపారాలను ప్రారంభించేందుకు అవకాశాలు పొందుతారన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా కుటుంబాల ఆదాయాన్ని పెంచడంతో పాటు ప్రాంత పారిశ్రామిక అభివృద్ధి ప్రయోజనాలను స్థానిక సమాజానికి చేరవేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కేంద్రం ద్వారా అర్హులైన స్థానిక యువతకు పరిశ్రమలకు అనుగుణమైన వృత్తి శిక్షణ, గుర్తింపు పొందిన ధ్రువపత్రాలు, ఉద్యోగ నియామక సహాయం అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, యువతను ఉద్యోగాలకు సిద్ధం చేయడంపై శిక్షణ కార్యక్రమాలు దృష్టి సారించనున్నాయి. వృత్తి శిక్షణతో పాటు సామాజిక అభివృద్ధి విభాగంలో మత్స్య పరిశ్రమ, వ్యవసాయం, పశుసంవర్ధక నిర్వహణ, మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారాలు, స్వయం ఉపాధిని ప్రోత్సహించే కార్యక్రమాలను ప్రతిపాదించారు. ఈ కార్యక్రమాల ద్వారా లబ్ధిదారులు తమ ప్రస్తుత జీవనోపాధిని బలోపేతం చేసుకోవడంతో పాటు అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించేందుకు సహాయం అందుతుంది. ఈ ఉద్దేశపూర్వక లేఖపై ఏపీఎస్ఎస్డీసీ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. గణేష్ కుమార్, ఏఎం/ఎన్ఎస్ ఇండియా డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ -- హెచ్‌ఆర్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఆశుతోష్ టెలాంగ్ సంతకాలు చేశారు. ఈ లేఖ ప్రతిపాదిత కేంద్రాన్ని ఏర్పాటు చేసే దిశగా ఇరు సంస్థల ప్రాథమిక ఉద్దేశాన్ని నమోదు చేస్తుంది. కేంద్ర అభివృద్ధి, అమలుకు సంబంధించిన తుది ఏర్పాట్లు అవగాహన ఒప్పందం ద్వారా నిర్ణయించబడతాయి.

# సామూహిక కుంకుమార్చనలు



**కవిటి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ):** మండలంలోని కుసుంపురం గ్రామంలో దేవీ నవరాత్రుల పూజా కార్యక్రమంలో భాగంగా మహిళచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భవానీ గురు స్వామి మోహన్ దొలాయ్. ఈఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భవాని సన్నిధానంలో 108 మంది మహిళలచే శ్రీ లలిత సహస్ర నామ కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారి కుంకుమ, ప్రసాదం భక్తులకు అందించారు. గ్రామంలో దీక్ష పూనిన భవాని భక్తుల చే ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలచే శ్రీ లలిత సహస్ర నామ కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారి కుంకుమ, ప్రసాదం భక్తులకు అందించారు. కార్యక్రమంలో గురుభవానీ మోహన్ దొళాయి, పురోహితుడు పూర్ణ, ప్రతాప్ దీక్ష పూనిన భవానిలు, గ్రామస్తులు, పెద్దలు, యువత, ఆడపడుచులు పాల్గొన్నారు. పూర్ణ, ప్రతాప్ దీక్ష పూనిన భవానిలు, గ్రామస్తులు, పెద్దలు, యువత, ఆడపడుచులు పాల్గొన్నారు.

# ఆక్వా రైతులకు అండగా ప్రభుత్వ ల్యాబ్ సేవలు




**కవిటి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ):** ఆక్వా సాగులో నష్టాలను తగ్గించి రైతులకు మెరుగైన దిగుబడులు సాధించేందుకు ప్రభుత్వం సాంకేతిక సహకారం అందిస్తోందని పలాస మత్స్యశాఖ సహాయకులు వై.సత్యనారాయణ అన్నారు.

ఆయన మాట్లాడుతూ సోంపేటలోని ప్రభుత్వ సమీకృత ఆక్వా ల్యాబ్లో రొయ్యలు, చేపల చెరువలకు సంబంధించిన నీరు మట్టి నమూనాలను పరీక్షించి, రైతులకు సాంకేతిక సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. చెరువుల్లో నీటి నాణ్యత, పీహెచ్‌ఎయిలు, మట్టి లక్షణాలను మందుగానే పరీక్షించుకోవడం ద్వారా సాగులో తలెత్తే సమస్యలను గుర్తించి, నష్టాలను నివారించవచ్చునని అన్నారు. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టడం ద్వారా రొయ్యలు, చేపల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు వ్యాధుల ముప్పును తగ్గించుకోవచ్చని తెలిపారు. ల్యాబ్ సేవలు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9.30 నుంచి సాయింత్రం 5.30 వరకు ఉంటుందని వివరాలకు 7989147688 నంబరును సంప్రదించాలని కోరారు.

# మాజీ యూఎఫ్సీ ఛాంపియన్ ఆంథోనీ పెటిస్‌తో తలపడనున్న నీరజ్ గోయత్




**విశాఖపట్నం , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** మోస్ట్ వాల్యూబుల్ ప్రమోషన్స్ (ఎంవిపి)కు చెందిన భారత బాక్సింగ్ స్టార్ నీరజ్ గోయత్ (21-4-2, 9 నాకౌట్లు), మాజీ యు ఎఫ్ సి లైట్‌వెయిట్ ప్రపంచ ఛాంపియన్ ఆంథోనీ 'షోటైమ్' పెటిస్ (ఎం ఎం ఏ రికార్డు: 25-14-0, 11 నాకౌట్లు)తో తలపడనున్నారు. ఈ పోటీ శనివారం, జనవరి 23, 2027న 154 పౌండ్ల సూపర్ వెల్టర్‌వెయిట్ విభాగంలో ఆరు రౌండ్ల పాటు జరగనుంది. ఐపిబిఎల్ బాక్సింగ్ సమర్పిస్తున్న ఈ ఈవెంట్‌కు ఇండియన్ బాక్సింగ్ కౌన్సిల్ అనుమతి లభించింది. ఈ చారిత్రాత్మక పోటీకి ఆతిథ్యం ఇచ్చేందుకు హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై నగరాలను పరిశీలిస్తున్నారు. వేదికతో పాటు ఆతిథ్య నగరాన్ని నవంబర్‌లో ప్రకటించనున్నారు. హర్యానాకు చెందిన 34 ఏళ్ల నీరజ్ గోయత్ దశాబ్దానికి పైగా భారత ప్రొఫెషనల్ బాక్సింగ్‌కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. వరల్డ్ బాక్సింగ్ కౌన్సిల్ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకున్న తొలి భారతీయ బాక్సర్‌గా ఆయన గుర్తింపు పొందారు. గతంలో డబ్ల్యు బి సి ఆసియా ఛాంపియన్‌గా కూడా నిలిచారు. 2024లో అమెరికాకు చెందిన బాక్సింగ్, ఎం ఎం ఏ ప్రమోషన్ సంస్థ ఎంవిపి తో ఒప్పందం చేసుకున్న తొలి అంతర్జాతీయ ఫైటర్‌గా నీరజ్ నిలిచారు. జేక్ పాల్, నకీసా బిదారియన్ ఈ సంస్థను స్థాపించారు. అదే ఏడాది నవంబర్‌లో జేక్ పాల్ వర్సెస్ మైక్ టైసన్ ఈవెంట్‌లో భాగంగా జరిగిన పోటీలో బ్రెజిల్‌కు చెందిన విహిందర్సన్ నూన్స్‌ను నీరజ్ ఓడించారు.

ఈ ఈవెంట్‌ను నెట్‌ఫ్లిక్స్‌లో 10.8 కోట్ల మంది ప్రత్యక్షంగా వీక్షించినట్లు వెల్లడించారు. ఇప్పుడు తన కెరీర్‌లోనే అతిపెద్ద పోటీని స్వదేశంలో ఆడేందుకు నీరజ్ సిద్ధమవుతున్నారు. నీరజ్ గోయత్ మాట్లాడుతూ, "నేను చైనా, థాయ్‌లాండ్, అమెరికా, బ్రిటన్‌లలో పోటీ పడ్డాను. ప్రతిసారీ మరొకరి ఈవెంట్‌లో భారతీయుడిగా బరిలోకి దిగాను. ఈసారి ఈవెంట్ మనది. నాపై నమ్మకం ఉంచి, ఈ చారిత్రాత్మక సందర్భాన్ని భారత్‌కు తీసుకువస్తున్న ఎంవిపి నకీసా బిదారియన్‌కు కృతజ్ఞతలు. ఆంథోనీ నిజమైన ఛాంపియన్. ఆయన సాధించిన విజయాలను నేను గౌరవిస్తాను. అయితే, నా సొంత ప్రజల ముందు ఇలాంటి ప్రముఖ ప్రత్యర్థితో పోటీ పడాలని నా కెరీర్ మొత్తం ఎదురుచూశాను. ఆ రాత్రిని నేను వదులుకోను" అని అన్నారు.

## ఈ నెల 16న గూడెంకొత్తవీధిలో కూటమి నేతల ఆత్మీయ సమావేశం



**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** ఈ నెల 16వ తేదీన గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో కూటమి పార్టీల నేతల ఆత్మీయ సమావేశం నిర్వహించ నున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ పసుపులేటి నాగమణి తెలిపారు. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరితో పాటు జనసేన, బీజేపీ పార్టీల నియోజకవర్గ ఇన్ చార్జిలు హాజరుకానున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశంలో చర్చించను న్నట్లు పేర్కొన్నారు. కూటమి పార్టీల నాయకు లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావే శాన్ని విజయ వంతం చేయాలని పసుపులేటి నాగమణి ఒక ప్రకటనలో కోరారు.

# యువతలో క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం పెంపొందించాలి

### ఆర్ఎస్ఎస్ ప్రారంభిక్ వర్గ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్

**కవిటి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** యువతలో క్రమశిక్షణ, దేశభక్తి, ఐక్యత, సామాజిక సేవాభావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల ప్రారంభిక్ వర్గ బుధవారం ముగిసింది. కవిటి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో సుమారు 200 మంది యువకులతో నిర్వహించిన ఈ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్, జనసేన ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త దాసరి రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవాహ మాధవ్ పాత్ర మాట్లాడుతూ సంఘంలో కొత్తగా చేరే యువకులకు సంఘ్ పద్ధతులు, క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక సేవ, ఐక్యత వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు శాఖా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతలో సేవా దృక్పథాన్ని పెంపొందించడంతోపాటు సమాజం పట్ల బాధ్యతను గుర్తు చేయడం ఈ శిక్షణలో ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు, సామాజిక అవసరాలు ఏర్పడినప్పుడు ప్రజలకు సహాయపడే కార్యక్రమాల్లో స్వయంసేవకులు ముందుండి పాల్గొంటారని మాధవ్ పాత్ర తెలిపారు. సేవే లక్ష్యంగా పనిచేస్తూ సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేస్తారని వివరించారు. భారతీయ



హిందూ సంప్రదాయాలు, సంస్కృతి, విలువల గురించి యువతకు ఈ శిబిరంలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణలో పాల్గొన్న యువకులకు క్రమశిక్షణ, సంఘటితంగా పనిచేయడం, సేవా కార్యక్రమాల ప్రాధాన్యంపై మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం విభాగ్ సహ కార్యవాహ కర్రి లింగరాజు, వర్గ కార్యవాహ బుద్దాల జయకృష్ణ, గొనప దాసప్ప, తెలుకుల ధర్మరాజు, పాఠశాల

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ మహేశ్వర్ రెడ్డి



**కవిటి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కవిటి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎస్పీ మహేశ్వర్ రెడ్డి బుధవారం సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, భద్రతా పరమైన అంశాలను పర్యవేక్షించారు. ఈయన వెంట కాశీబుగ్గ డి.ఎస్.పి రమణ, ఇచ్ఛాపురం సీఐ చిన్నమనాయుడు, కవిటి ఎస్సై రవివర్మ ఉన్నారు.

# దేవరాపల్లిలో రూ.2.05 కోట్లతో కస్తూర్బా బాలికల వసతి గృహం ప్రారంభం

### 35 మందికి రూ.15.56 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు



**దేవరాపల్లి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన టైప్-4 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) వసతి గృహాన్ని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, జీసీడీవో హెమీమ బుధవారం ఘనంగా ప్రారంభించారు.సమగ్ర శిక్ష నిధులు రూ.2.05 కోట్లతో నిర్మించిన ఈ భవనంలో 100 మంది బాలికలకు సరిపడా 15 డార్మిటరీ గదులు, విశాలమైన డైనింగ్ హాలు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేశారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాడుగుల నియోజకవర్గంలో బాలికల విద్యా అవసరాల కోసం నాలుగు టైప్-4 కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.అనంతరం మాడుగుల నియోజకవర్గంలోని అనారోగ్య కుటుంబాలకు వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన 35 మందికి రూ.15.56 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఈ టి.వి. నరసింహారావు, డీఈవో సిజిఎస్ నాగేశ్వరరావు, మండల తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, రైవాడ రిజర్వాయర్ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రు నాయుడు, జనసేన మండల అధ్యక్షులు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు, మండల బిజెపి అధ్యక్షురాలు ఆవుగడ్డ సత్యవేణి, శరకాన సూర్యనారాయణ, నాలుగు మండలాల ఎంఈవోలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డ ప్రతిభకు రాష్ట్రస్థాయి గుర్తింపు

- కుంజ దివ్య కుస్తీ పోటీల్లో స్వర్ణ పతకం..
- జాతీయ పోటీలకు సోములగూడెం బాలిక





**వి.ఆర్.పురం , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** సోములగూడెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని కుంజా దివ్య రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో స్వర్ణ పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. పల్నాడు జిల్లా కారెంపూడిలో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో దివ్య తన ప్రతిభను . పద్నాలు గేళ్ల లోపు బాలికల 30 కిలోల బరువు విభాగంలో ప్రత్యర్థులపై విజయం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయంతో ఈ నెల 30వ తేదీ నుంచి నవంబర్ 5వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి కుస్తీ పోటీలకు దివ్య ఎంపికైంది. మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో విజయం సాధించి జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీ మనోహరరావు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి పోటీల్లోనూ దివ్య పతకం సాధించి పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ దివ్యకు శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయుడు, శిక్షకుడు శివకుమార్ భద్రమ్మ, రాధ గ్రామస్తులు మండల ప్రజలు అభినందించారు.



# తుది దశకు చేరుకున్న పోటీలు

**కవిటి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** గత మూడు రోజులుగా రామయ్య పుట్టుకలో జరుగుతున్న నియోజకవర్గస్థాయి క్యారమ్స్ పోటీలు తుది దశకు చేరుకున్నాయి సింగల్ విభాగంలో రెండు టీములు. డబుల్స్ విభాగంలో రెండు టీములు చేరుకున్నాయి విజేతలకు నగదుతోపాటు మెమొంటోలు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు

# అన్ని వర్గాలకు ప్రాధాన్యం : ఎమ్మెల్యే అశోక్



**కవిటి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** కూటమి పాలనలో అన్ని వర్గాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. బుధవారం మండల కేంద్రం కవిటి లో ఉన్న అగ్నికుల క్షత్రియ అదనపు భవనాల నిర్మాణానికి అశోక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో అని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ భవన నిర్మాణాలకు ఎంపీ లాండ్స్ 10 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇచ్చాపురం జనసేన నియోజకవర్గ ఇన్చార్జి దాసరి రాజు. మా జి. జడ్పిటిసి బెందలం రమేష్. ఉషోదయ సంఘ అధ్యక్షులు ఆరంగి కృష్ణారావు. ఆరంగి మధు. రాజు. బార్ల చిన్నబాబు. ఎర్రబాసు. మనీ చంద్రప్రకాష్. సి పాన రమణ. తిరుమల. బీమా రౌ లో. కుల నాయకులు. లక్ష్మణ మూర్తి సింహాచలం. కృష్ణా రావు .ముకుందరావు. రామారావు తదితరులు పాల్గొన్నారు

# దేవరాపల్లి మండలంలో తీవ్ర విషాదం

### అనకాపల్లి ఎస్‌బి కానిస్టేబుల్ పైల మోహన్ హఠాన్మరణం, పోలీస్ గౌరవ వందనంతో అంత్యక్రియలు



**దేవరాపల్లి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** దేవరాపల్లి మండలం కొత్తపెంట గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ పైల మోహన్ (2009 బ్యాచ్) హఠాత్తుగా మృతి చెందారు. ఈ ఘటనతో కొత్తపెంట గ్రామంలో, అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖలో తీవ్ర విషాదం అలుముకుంది. అనకాపల్లి కలెక్టరేట్ లోని ఎస్బీ (స్పెషల్ బ్రాంచ్) విభాగంలో విధులు నిర్వహిస్తున్న పైల మోహన్ బుధవారం ఉదయం స్వగ్రామమైన కొత్తపెంటలో ఉండగా బీపీ, హార్ట్ ఎటాక్ తో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నంకు తరలిస్తుండగా మార్గమధ్యలో పెందుర్తి వద్ద పరిస్థితి విషమించి మృతి చెందారు.మృతదేహాన్ని స్వగ్రామం కొత్తపెంటకు తీసుకురాగా, అనకాపల్లి జిల్లా పోలీస్ తరఫున పోలీస్ గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ హానర్) తో అధికార లాంఛనంగా అంత్యక్రియలు నిర్వహించారు. కొత్తపెంట గ్రామంలో జరిగిన అంత్యక్రియలకు పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.



# ఎస్ కోట నుండి గరుగుబిల్లి వరకు బస్సు సౌకార్యం కల్పన



**విజయనగరం , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** సియారీ దొన్నుదొర విజయనగరం జోనల్ చైర్మన్ ఆధ్వర్యంలో గరుగుబిల్లి పంచాయితీ కేంద్రం వరకు కొత్త బస్సు సౌకర్యాన్ని బుధవారం జోనల్ చైర్మన్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామప్రజలు ఏర్పాటు చేసిన అభినందన సభ లో నాయకులు గ్రామస్థులు మాట్లాడుతూ గరుగుబిల్లి పంచాయితీ ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. ఆర్టీసీ జోనల్ చైర్మన్ ప్రత్యేక చొరవతో గరుగుబిల్లి గ్రామ కేంద్రానికి నూతన బస్సు సౌకర్యాము కల్పించడం ఎంతో సంతోష కరమని ఆనందం వ్యక్తం చేసారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జోనల్ చైర్మన్ పచ్చజెండా ఊపి ఈ బస్సు సర్వీసును లాంఛనంగా ప్రారంభించారు. గత కొంతకాలంగా సరైన రవాణా సౌకర్యాలు లేక విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు పడుతున్న ఇబ్బందులను స్థానికులు జోనల్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా అవసరాలను గుర్తించి, తక్షణమే స్పందించిన చైర్మన్ ఉన్నతాధికారులతో మాట్లాడి గరుగుబిల్లి మీదుగా వెళ్లే కొత్త సర్వీసులను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా జోనల్ చైర్మన్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ప్రయాణికులు అధిక ధరలకు విక్రయించే ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా, సురక్షితమైన ఆర్టీసీ ప్రయాణాన్ని వినియోగించుకోవాలని కోరారు. త్వరలోనే మండలంలోని మరికొన్ని మారుమూల గ్రామాలకు కూడా బస్సు వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు సుబ్బారావు కార్యదర్శి నరసింహా మూర్తి ఉపాధ్యక్షులు భీమరాజు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జాతీయ స్థాయిలో నిక్షిత్ కు 33వ ర్యాంకు

**కవిటి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** జాతీయ స్థాయిలో ఏఐ ప్రాజెక్టు ఇన్నోవేషన్లో కవిటి మండలం దొంకపుట్టుగ గ్రామానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి కంసు. నిక్షిత్ ప్రతిభచాటాడు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో తాను కావిటి కవిటి రూపొందించిన -ఫైల్ నావిగేటర్ ఏఐ' ప్రాజెక్టుకు జాతీయ స్థాయిలో 33వ ర్యాంకు సాధించాడు. ఈ ప్రతిభకు గుర్తింపుగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా సత్కారం అందుకున్నాడు. గతంలో గ్లోబల్ సౌత్ సదస్సులోనూ దేశం తరుపున ప్రాతినిధ్యం వహించి గుర్తింపు పొందాడు. ఈ నేపథ్యంలో బుధవారం శ్రీ చింతామణి సొండి



కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిక్షిత్ కు దుశ్శాలువాతో మెమెంటో ఇచ్చి సత్కరించారు. ప్రతిభవంతులైన విద్యార్థులను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని అధ్యక్షులు పాండవ.రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ హామీలపై ప్రజలకు వివరించాలి

## పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి : కంకిపాటి గిరి ప్రసాద్



**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు విభేదాలు వీడి సమన్వయంతో పనిచేయాలని వైసీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం జీకేవీధి మండలం దేవరపల్లి పంచాయతీ మల్లికార్జున గ్రామంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోయిన కుమారి, మాజీ జడ్పీటీసీ మచ్చల మత్స్యరాజు, మాజీ ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల కార్యదర్శి దేవరాజు ఉదయ్ భాస్కర్, పంచాయతీ అధ్యక్షుడు కుమ్మరి రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు మాతృవియోగం

## 88 ఏళ్ల తల్లి అమ్మనమ్మ కన్నుమూత



**దేవరాపల్లి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్సీపీ శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ బూడి ముత్యాల నాయుడుకు మాతృ వియోగం కలిగింది. ముత్యాలనాయుడు మాతృ మూర్తి బూడి అమ్మనమ్మ (88) బుధవారం సాయంత్రం కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె దేవరాపల్లి మండలం తారువలోని స్వగృహంలో తుది శ్వాస విడిచారు. తల్లి మరణంతో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఇంట విషాదం నెలకొంది. మాతృమూర్తి పార్థివ దేహం వద్ద ముత్యాలనాయుడు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దీంతో స్వగ్రామం తారువలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అమ్మనమ్మ మృతి పట్ల పలువురు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు సంతాపం వెలిబుచ్చారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుతున్నట్లు ప్రకటించారు. గురువారం ఉదయం 10 గంటలకు తారువ గ్రామంలో అమ్మనమ్మ అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయి?..

## కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతల ఫైర్



**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరుతో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలి లక్ష్మణ్, కుందేరి రామకృష్ణ విమర్శించారు. మహిళలకు నెలకు రూ. 1,500, నిరుద్యోగులకు భృతి, ఉచిత గ్యాస్ సిలిండర్లు, యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు ఆర్థిక సాయం వంటి హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు, బస్సు సదుపాయాలు లేక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చామని పేర్కొంటూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.

# కైలాసగిరిపై పోలీస్ ఔట్ పోస్ట్ ప్రారంభం

**విశాఖపట్నం , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన కైలాసగిరిపై బుధవారం పోలీస్ ఔట్ పోస్ట్ ను వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ఎమ్.ఎల్.ఏ (ఈస్ట్) వెలగ పూడి రామకృష్ణ బాబు నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి, సంయుక్తం గా ప్రారంభిం చారు గ్లాస్ బ్రిడ్జ్, రోప్ వే, శివ పార్వతుల విగ్రహం, 65 అడుగుల త్రిశూలం మరియు డమరుకం, రోప్ వే వంటి పలు ఆకర్షనీయమైన సందర్శనా ప్రాంతాలు కలిగి ఉన్న కైలాసగిరిపై పర్యాటకుల భద్రత నిమిత్తం ఒక పోలీస్ ఔట్ పోస్ట్ ను బుధవారం



ప్రారంభించడం జరిగినది. ఈ పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయుటలో ముఖ్య ఉద్దేశ్యం ఈ ప్రాంతాలలో ఏటువంటి ఆకతాయిలు ఆగడాలకు అవకాశం లేకుండా, పర్యాటక ప్రాంతాలలో ఎటువంటి అసాంఘిక కార్యకలా పాలకు తావు లేకుండా, ఆయా ప్రాంతాలలో నిరంతరం పోలీసింగ్ ఉండేలా చేయడం. అత్యవసర సమ యాల లో పోలీసింగ్ అందు బాటులో ఉ ండే ఉద్దేశంతో ఈ ఔట్ పోస్టు పని చేసే లా తగు సిబ్బందిని అందు బాటు లో ఉంచడం జరిగినది. ఈ పోలీస్ ఔట్ పోస్ట్ ప్రారంభ కార్య క్రమం నందు ప్రజా ప్రతినిధులు, సీపీ పాటుగా డి.సి.పి-01 (ఎల్ ఏ ఓ) వి.ఎన్.మణికంఠ చందోలు, ఏ.సి.పి (ద్వారకా) మల్లేశ్వరావు ,, ఆరిలోవ సీఐ (ఎల్ ఏ ఓ) శ్రీనివాసరావు , ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# జగన్ ఆశీస్సులతో అభ్యర్థి ఎవరైనా 100% గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

## మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయ ప్రసాద్

**విశాఖపట్నం , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో పార్టీ అభ్యర్థి ఎవరు అయినా 100% గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం అని మాజీ శాసనసభ్యుడు మళ్ళ విజయ ప్రసాద్ పిలుపునిచ్చారు. జీవీఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా బుధవారం సీతమ్మధార క్యాంప్ కార్యాలయంలో మాజీ శాసనసభ్యుడు , పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ పార్టీ పరిశీలకులు జహీర్ అహ్మద్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మళ్ళ విజయ ప్రసాద్ మాట్లాడుతూ జీవీఎంసీ ఎన్నికల్లో భాగంగా కార్పొరేటర్ అభ్యర్థులుగా బయోడేటాలు ఇచ్చిన వారి పేర్లు సెంట్రల్ ఆఫీస్ కు పంపడం జరిగిందని తెలిపారు. పార్టీ అభ్యర్థులందరి ఆర్థిక, రాజకీయ, సామాజిక



సమీకరణాలకు అనుగుణంగా పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఎవరికి పార్టీ టికెట్ వచ్చినా అందరూ సమిష్టిగా వారి గెలుపుకు తోడ్పాటునిద్దామని తెలిపారు. కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులందరికీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు బాజీ నాయుడు గారి ఆధ్వర్యంలో నామినేషన్ వేయడం కొరకు ఏ సర్టిఫికెట్లు సమకూర్చుకోవాలో తెలియజేశారు. పార్టీ పరిశీలకులు జహీర్ అహ్మద్ గారు మాట్లాడుతూ అభ్యర్థులందరూ పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వార్డ్ అధ్యక్షులు, ఎన్నికలలో పోటీ చేయడానికి బయోడేటా ఇచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# వైసీపీని నమ్మి మోసపోవద్దు.. గ్రామాల అభివృద్ధికి దూరం కావద్దు

## జననేత గొర్లె వీరవెంకట్



**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** వైసీపీని నమ్మి మోసపోవద్దని, గ్రామాల అభివృద్ధికి దూరం కావద్దని పాడేరు అసెంబ్లీ స్థానిక సంస్థల ఎన్నికల జనసేన పార్టీ సమన్వయకర్త, అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి కుంటు పడిందని, గ్రామాల్లో కనీస మౌలిక సదుపా యాల కల్పనకు కూడా నిధుల కొరత ఏర్పడిందని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయాలు కల్పించడంతో పాటు, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, సర్పంచులుగా కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని గొర్లె వీరవెంకట్ ఒక ప్రకటనలో కోరారు.

# కామాక్షి దేవి ఆలయంలో ఘనంగా దేవినవరాత్రులు

**అనకాపల్లి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** నిదానదొడ్డి లో శ్రీయున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహోత్సవాలు భాగంగా బుధవారం అమ్మవారు భక్తులకు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిచ్చరు కుంకుమ పూజలు నిర్వ హించారు. ఆలయం వద్ద సిరి స్పందన నృత్యాల యం విద్యార్థులచే భరతనాట్యం ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ప్రత్యేక పూజలు నిర్వహిం చారు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో. పట్టణ సంఘం అధ్యక్షులు పొ న్నాడ వెంకట సత్యనరసింహ ఆచారి (పెద బాబు), ప్రధాన కార్యదర్శి యండపల్లి మోహన్ బ్రహ్మాజీ, కోశాధికారి కిల్లాడ శ్రీనివాసరావు, , పట్టణ కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు కోరుకొండ వెంకటరావు,విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కోటబొమ్మాళిలో ఆధ్యాత్మిక శోభ..

# అంబరాన్నంటిన కొత్తమ్మతల్లి శతాబ్ది ఉత్సవాల సందడి!

- మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వైభవం.. కోటబొమ్మాళిలో కనుల పండువగా కొత్తమ్మతల్లి శోభాయాత్ర!
- భక్తజన సందోహం మధ్య వైభవంగా శోభాయాత్ర
- 28కి పైగా సంప్రదాయ కళారూపాలతో కనువిందు చేసిన కళాకారులు
- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు



**కోటబొమ్మాళి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ):** శ్రీ కొత్తమ్మతల్లి 101వ వార్షిక జాతర మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం నిర్వహించిన అమ్మవారి శోభాయాత్ర అత్యంత వైభవంగా సాగింది. భక్తజన సందోహం, మంగళ వాయిద్యాల నడుమ, సంప్రదాయ కళారూపాల ప్రదర్శనలతో కోటబొమ్మాళి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సుమారు 28 రకాల శకటాలు, రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల నమూనాలతో రూపొందించిన శకటాలు, విభిన్న సాంస్కృతిక ప్రదర్శనలు శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

### ఘనంగా ప్రారంభమైన శోభాయాత్ర

బుధవారం సాయంత్రం కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు వద్ద శోభాయాత్రను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సతీమణి మాధవి తదితరులు ఢంకా మోగించి, జెండా ఊపి ప్రారంభించారు. నాదస్వరం, డోలు, ఇతర మంగళ వాయిద్యాల నడుమ ప్రారంభమైన ఈ యాత్ర భక్తుల్లో ఉత్సాహాన్ని నింపింది. కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు నుంచి కొత్తపేట జంక్షన్ మీదుగా సుమారు మూడు గంటలపాటు సాగిన శోభాయాత్ర కోటబొమ్మాళి పెద్ద చెరువు వద్ద ముగిసింది.

### సుమారు 28 శకటాలు.. దేవాలయాల నమూనాలు ప్రత్యేక ఆకర్షణ

శోభాయాత్రలో భాగంగా సుమారు 28 రకాల శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల రథాలు, ఆలయాల నమూనాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సింహాచలం, అన్నవరం దేవస్థానాల రథాల నమూనాలు, సింహరథం తదితర ఆకర్షణీయ శకటాలు యాత్రకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. అలంకరణలు, సంప్రదాయ ప్రతీకలతో రూపుదిద్దుకున్న శకటాలను తిలకించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

### సంప్రదాయ కళారూపాలతో సాంస్కృతిక వైభవం

శోభాయాత్రలో ప్రదర్శించిన విభిన్న జానపద, సంప్రదాయ కళారూపాలు ప్రజలను మంత్రముగ్ధులను చేశాయి. కోలాటం, డాండియా, నృత్యం, పెద్దపాడు డప్పుల ప్రదర్శన, మచిలీపట్నం డప్పుల నృత్యం, కథకళి, చెక్కభజన, మహిళల చెక్కభజన, బిందెల నృత్యం, పులివేషాలు, చెంచు నృత్యం, గరగల నృత్యం, తప్పెటగుళ్లు, సింగుబజ, రామదండు, గంగిరెద్దుల ప్రదర్శన, హరిదాసుల వేషధారణలు, కలశయాత్ర, అమ్మవారి వేషధారణలు వంటి కళారూపాలు ఆద్యంతం అలరించాయి. అలాగే మంగళ వాయిద్యాలు, మహిళల మిక్సింగ్ కోలాటం, మోటోపాతులు, ఆవు--పులి ప్రదర్శన, టెడ్డీ బేర్, పొడుగు జోకర్ల ప్రదర్శనలు, సుంకుమారి ప్రదర్శన తదితర కార్యక్రమాలు శోభాయాత్రలో సందడి చేశాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించడంతో కోటబొమ్మాళి వీధులు సాంస్కృతిక కళావైభవంతో కళకళలాడాయి.

### విద్యుద్దీపాల వెలుగుల్లో పండుగ శోభ

జాతర రెండో రోజు సందర్భంగా కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంతోపాటు కోటబొమ్మాళి పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయం, ప్రధాన వీధులు విద్యుద్దీపాల అలంకరణతో ధగధగలాడాయి. శోభాయాత్రను తిలకించేం దుకు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో చేరడంతో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి, సంప్రదా యం, జానపద కళలు, సాంస్కృతిక వైభవం సమ్మిళితమైన కొత్తమ్మతల్లి శోభాయాత్ర ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమ్మవారి దర్శనం, శోభాయాత్రలోని వైవిధ్యభరి తమైన ప్రదర్శనలతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ కోరాడ చిన్న గోవింద్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలమల విజయలక్ష్మి, టీడీపీ నాయకుడు తర్ర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో కొనసాగుతున్న మూడవ విడత ఇన్ స్పెక్షన్ - ఆనందపురం స్టేషన్ ను తనిఖీ చేసిన సీపీ బాగ్చి





**విశాఖపట్నం , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** నగరంలో లా ఒ ఆర్డర్ అదుపులో ఉంచుతూ నగరం మొత్తం ప్రశాంతంగా ఉండేలా నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల నందు సీపీ మూడవ విడత ఇన్ స్పెక్షన్ ను చేపడుతున్న విషయం విదితమే. బుధవారం సాయంత్రం ఆనందపురం పోలీస్ స్టేషన్ (లా ఒ ఆర్డర్) ను సందర్శించి ఇన్ స్పెక్షన్ చేపట్టిన నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, అధికారులు, సిబ్బంది విధులను సమీక్షించి, స్టేషన్ పరిసరాలు మొత్తం పరిశీలించి పలు ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ పరిధిలో గల సమస్యలపై చర్చించి, పరిష్కారానికి తగు చర్యలను సూచించారు. సిబ్బంది సమస్యలపై, అవసరమైన సదుపాయాలపై వారిని నేరుగా అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులు అన్నీ సక్రమంగా ఉన్నదీ లేనిదీ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేయడం జరిగింది.

# పోలీస్ కానిస్టేబుల్ పైలా మోహన్ అకాల మృతికి జిల్లా ఎస్పీ ప్రగాఢ సంతాపం..ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు



**అనకాపల్లి (దేవరపల్లి) , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో విధులు నిర్వహిస్తూ, జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సమన్వయ కర్తగా పనిచేస్తున్న 2009 బ్యాచ్ పోలీస్ కానిస్టేబుల్ పైలా మోహన్ (PC 2090) తీవ్ర అనారోగ్యంతో ఈ రోజు ఉదయం తన స్వగృహంలో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పైలా మోహన్ తన విధులను ఎంతో నిబద్ధత, అంకితభావంతో నిర్వహించారని, పోలీసు శాఖకు ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. వారి అకాల మరణం పోలీస్ విభాగానికి తీరని లోటని పేర్కొన్నారు. దివంగత మోహన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతునికి భార్య పైలా భవాని (38), కుమారులు పైలా భవేష్ (12 - 8వ తరగతి), పైలా కుషాల్ ప్రసన్న కుమార్ (9) ఉన్నారు. మోహన్ స్వగ్రామమైన దేవరపల్లి మండలం, కొత్తపెంట గ్రామంలో పోలీస్ గౌరవ వందనంతో, అధికారిక ప్రభుత్వ లాంఛనాల నడుమ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీ వి.బాబ్జీ రావు, సీఐలు ఎస్.బాల సూర్యారావు, కె.కృష్ణ జి.అశోక్ కుమార్, పి.రమేష్, ఎస్సై వి.సత్యనారాయణతో పాటు స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, ఇతర పోలీసు అధికారులు పాల్గొని మోహన్ భౌతిక కాయానికి నివాళులర్పించారు.



# నూకాంబిక ఆలయంలో సప్త ప్రకార సేవ

**అనకాపల్లి, అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భాగంగా బుధవారం అమ్మవారికి సప్తప్రకార సేవ ఘనంగా నిర్వహించారు. మళ్ల వెంకట్ బెనర్జీ, కాతా రామారావు, మండలం విష్ణువర్ధన్ రావు దంపతులు, కుటుంబ సభ్యులుతో పాల్గొని అన్న సమారాదాన్ని ప్రారంభించారు అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు విచ్చేశారు ఈ సందర్భంగా చేసిన ఏర్పాట్లు అందరిని ఆకట్టుకున్నాయి వేదం పండితుల మంత్రం చరణలతో ఆలయ పరిసరాలు మారు మోగాయి .ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, జిల్లా సహాయ కమిషనర్ కే సుధారాణి,ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

# దోమల మందు పిచికారీ పనులను పరిశీలించిన జిల్లా మలేరియా అధికారి

## మలేరియా కేసులు, బాధితులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా



**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** మండలంలో దామనపల్లి పంచాయతీ పరిధిలోని సిగనపల్లి గ్రామంలో దోమల నివారణకు చేపడుతున్న మందు పిచికారీ విధానాన్ని జిల్లా మలేరియా అధికారి ఎం. తులసి బుధవారం పరిశీలించారు. గ్రామంలో దోమల నివారణకు చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మలేరియా నివారణకు తీసుకుంటున్న చర్యలు, దోమల మందు పిచికారీ నిర్వహణ, ఆశా కార్యకర్తలు చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాల గురించి సమీక్షించారు. ఆశా కార్యకర్తల రికార్డులను తనిఖీ చేసి, గ్రామంలో నమోదైన మలేరియా కేసుల వివరాలు, వ్యాధి లక్షణాలతో బాధప డుతున్న వారికి అందిస్తున్న వైద్య చికిత్స గురించి అడిగి తెలుసు కున్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో క్షేత్రస్థాయి సిబ్బంది పాత్ర కీలకమని, గ్రామాల్లో ఆరోగ్య పరిస్థితుల ను నిరంతరం పర్యవేక్షించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారులు కే. పోతురాజు, నూకరాజు, హెల్త్ అసిస్టెంట్లు సదానంద, గోవింద్, జయరాజ్, మధు, ఆశా కార్యకర్త రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కారు ఢీ ప్రమాదంలో ఒకరు మృతి..పలువురికి తీవ్ర గాయాలు



**వి.ఆర్.పురం , అక్టోబర్ 14 ( మనం న్యూస్ ) :** రామవరం పంచాయతీ పరిధిలోని అడవి వెంకన్నగూడెం గ్రామం చివారులో ఉన్న మూల మలుపు ఆవరణలో చింతూరు నుంచి వి.ఆర్ పురం కి వస్తున్న ఆటోను అడవి వెంకన్నగూడెం దగ్గరలో స్పీడ్ గా వస్తున్న కార్ ఆటోను బలవంతంగా ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న సోములగుడేం గ్రామానికి చిందిన వృద్ధుడు మీడియం సత్యనారాయణ ను ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు ఎసై సాధిక్ తెలిపారు .చొప్పల్లి గ్రామానికి చెందిన మహిళకు తీవ్ర గాయాలయ్యాయని .మరి కొందరిని రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారాని. కేసునమోదు చేసి విచారణ చేపట్టమని స్థానిక ఎసై సాధిక్ తిలిపారు.



# గంజాయి ఆయిల్ అక్రమ విక్రయం కేసులో నలుగురు అరెస్ట్ - 500 గ్రాముల గంజాయి ఆయిల్, 4 ఫోన్లు స్వాధీనం



**విశాఖపట్నం, అక్టోబర్ 14 ( మనం న్యూస్ ):** గాజువాక పోలీస్ స్టేషన్ సీఐ వాసు నాయుడు ఆదేశాల మేరకు, గాజువాక ఎస్ ఐ ఎం . కృష్ణ బాబు , సిటీ టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ . రవి కుమార్ మరియు గాజువాక పోలీస్ స్టేషన్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో గంజాయి ఆయిల్ అక్రమ విక్రయానికి సంబంధించిన కేసులో నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. బుధవారం అనగా 14-09-2026న పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, గాజువాక సీఎంర్ షాపింగ్ మాల్ వెనుక ఉన్న కైలాష్ నగర్ ప్రాంతంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో పోలీసులను గమనించి అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి పట్టుకున్నారు. విచారణలో ప్రధాన నిందితుడు ఒడిశా ప్రాంతం నుంచి గంజాయి ఆయిల్‌ను తీసుకువచ్చి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. అతని వద్ద నుంచి సుమారు 500 గ్రాముల గంజాయి ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిందితుల వద్ద ఉన్న నాలుగు ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన ముగ్గురు వ్యక్తులకు నిర్వహించిన ప్రాథమిక డ్రగ్ స్క్రీనింగ్ పరీక్షల్లో పాజిటివ్ ఫలితాలు వచ్చినట్లు తెలిపారు.

**నిందితుల వివరాలు:**

1. రొంగల తరుణ్ తేజ ఏ తేజ, వయస్సు 20 సం, విశాఖపట్నం. 2. చిల్లా రామ్ కళ్యాణ్ రెడ్డి, వయస్సు 23 సం, శ్రీహరిపురం, విశాఖపట్నం. 3. మహమ్మద్ గాలిబ్, వయస్సు 26 సం, అజీమాబాద్, గాజువాక.

4. మహమ్మద్ ఆదిల్ రజాకాద్రి, వయస్సు 26 సం, అజీమాబాద్, గాజువాక.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు:**

1. సుమారు 500 గ్రాముల గంజాయి ఆయిల్. 2. ఒక రియల్ మీ , ఒక శాంసుంగ్ , ఒక వివో , ఒక ఊరూ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు. 3. పరీక్షల కోసం ఉపయోగించిన మూడు ర్యాపిడ్ డ్రగ్ స్క్రీనింగ్ టెస్ట్ కిట్లు. స్వాధీనం చేసుకున్న గంజాయి ఆయిల్, మొబైల్ ఫోన్లు మరియు ఇతర వస్తువులను కేసు దర్యాప్తులో భాగంగా సీజ్ చేసి, నలుగురు వ్యక్తులను తదుపరి విచారణ నిమిత్తం గాజువాక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కేసులో గంజాయి ఆయిల్ అక్రమ రవాణా, నిల్వ మరియు విక్రయాలకు సంబంధించిన ఇతర వివరాలను తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# నక్కపల్లిలో ఎస్సీడీసీ ఏర్పాటుకు ఏపీఎస్ఎస్డీసీ ఏఎం/ఎన్ఎస్ ఇండియా ఎంఓయూ

**విశాఖపట్నం, అక్టోబర్ 14 ( మనం న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) ఆర్సెలర్‌మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఏఎం/ఎన్ఎస్ ఇండియా) సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో నైపుణ్య, సామాజిక అభివృద్ధి కేంద్రం (ఎస్సీడీసీ) ఏర్పాటుకు ముందడుగు వేయడానికి ఉద్దేశపూర్వక లేఖ పై సంతకాలు చేశాయి. ఈ ప్రతిపాదిత కేంద్రం ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన వృత్తి నైపుణ్య శిక్షణను, సామాజిక జీవనోపాధి కార్యక్రమాలను సమన్వయం చేసి ఈ ప్రాంతంలో ఉపాధి, ఆదాయ అవకాశాలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏపీఎస్ఎస్డీసీ మేనేజింగ్ డైరెక్టర్ జి. గణేష్ కుమార్ మాట్లాడుతూ మత్స్యకారులు, రైతులు, స్థానిక యువత, మహిళలకు ఆచరణాత్మక శిక్షణ, జీవనోపాధి కార్యక్రమాలు, సంబంధిత ప్రభుత్వ పథకాలతో అనుసంధానం ద్వారా సహాయం అందించనున్నట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని యువతకు ఉపాధి అవకాశాలను అందించే నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు స్థానిక ప్రజలకు చేరేలా చూడటం మా ప్రాధాన్యత. నక్కపల్లిలో ప్రతిపాదించిన ఈ కేంద్రం పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణను, జీవనోపాధి సహాయాన్ని ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. మత్స్యకారులు, రైతుల జీవనోపాధిని బలోపేతం చేయడంతో పాటు యువత, మహిళలకు కొత్త అవకాశాలను కల్పించే కార్యక్రమాన్ని అభివృద్ధి చేయడానికి ఏఎం/ ఎన్ఎస్ ఇండియాతో కలిసి పనిచేయాలని ఆశిస్తున్నాం" అని అన్నారు. ఏఎం/ఎన్ఎస్ హెచ్ఆర్ అండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగ డైరెక్టర్ ఆశుతోష్ టెలాంగ్ మాట్లాడుతూ నక్కపల్లి, పరిసర ప్రాంతాల ప్రజలకు ఉద్యోగాలు పొందేందుకు లేదా స్వయం ఉపాధిని ప్రారంభించేందుకు దోహదపడే శిక్షణ అందుబాటులోకి తీసుకురావడం ఈ కేంద్రం ప్రధాన లక్ష్యం చెప్పారు. మత్స్యకారులు, రైతులు తమ జీవనోపాధిని మరింత బలోపేతం చేసుకునేందుకు సహాయం పొందుతారు. మహిళలు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని చిన్న వ్యాపారాలను ప్రారంభించేందుకు అవకాశాలు పొందుతారన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా కుటుంబాల ఆదాయాన్ని పెంచడంతో పాటు ప్రాంత పారిశ్రామిక అభివృద్ధి ప్రయోజనాలను స్థానిక సమాజానికి చేరవేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కేంద్రం ద్వారా అర్హులైన స్థానిక యువతకు పరిశ్రమలకు అనుగుణమైన వృత్తి శిక్షణ, గుర్తింపు పొందిన ధ్రువపత్రాలు, ఉద్యోగ నియామక సహాయం అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, యువతను ఉద్యోగాలకు సిద్ధం చేయడంపై శిక్షణ కార్యక్రమాలు దృష్టి సారించనున్నాయి. వృత్తి శిక్షణతో పాటు సామాజిక అభివృద్ధి విభాగంలో మత్స్య పరిశ్రమ, వ్యవసాయం, పశుసంవర్ధక నిర్వహణ, మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారాలు, స్వయం ఉపాధిని ప్రోత్సహించే కార్యక్రమాలను ప్రతిపాదించారు. ఈ కార్యక్రమాల ద్వారా లబ్ధిదారులు తమ ప్రస్తుత జీవనోపాధిని బలోపేతం చేసుకోవడంతో పాటు అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించేందుకు సహాయం అందుతుంది. ఈ ఉద్దేశపూర్వక లేఖపై ఏపీఎస్ఎస్డీసీ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. గణేష్ కుమార్, ఏఎం/ఎన్ఎస్ ఇండియా డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ -- హెచ్ఆర్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఆశుతోష్ టెలాంగ్ సంతకాలు చేశారు. ఈ లేఖ ప్రతిపాదిత కేంద్రాన్ని ఏర్పాటు చేసే దిశగా ఇరు సంస్థల ప్రాథమిక ఉద్దేశాన్ని నమోదు చేస్తుంది. కేంద్ర అభివృద్ధి, అమలుకు సంబంధించిన తుది ఏర్పాట్లు అవగాహన ఒప్పందం ద్వారా నిర్ణయించబడతాయి.

# ఆర్కే బీచ్ లో సముద్రంలో కొట్టుకుపోతున్న బాలుడిని కాపాడిన పోలీసులు



**విశాఖపట్నం, అక్టోబర్ 14 ( మనం న్యూస్ ):** బుధవారం తేదీ 14-10-2026న ఉదయం కొల్లూరు విలేజ్, ఏలూరుకు చెందిన పదిమంది కుటుంబ సభ్యులు ఆర్కే బీచ్ ను సందర్శించి సముద్రంలో స్నానం చేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. సుమారు 11 గంటల ప్రాంతంలో పదిమందిలో ఒకడైన భలే రాజేష్, సన్నాఫ్ రాము, ఏజ్ 13 ఇయర్స్, సెవెంత్ క్లాస్ చదువుతున్న బాలుడు సముద్రంలో అలల తాకిడికి లోపలికి వెళ్ళిపోతుండగా, అక్కడ విధుల్లో ఉన్న పోర్ట్ సి ఎస్ పి ఎస్ సిబ్బంది అయిన హెచ్ సి 494, నాయుడు అప్రమత్తమయ్యారు. వెంటనే జీవీఎంసీ స్విమ్మర్ అయిన తెడ్డుపాల్ రాజును అప్రమత్తం చేసి సదరు బాలుడిని కాపాడి ఒడ్డుకు తీసుకొని రావడం జరిగినది. సదరు బాలుడి ఆరోగ్యం నిలకడగా ఉన్నందున కౌన్సిలింగ్ చేసి పిమ్మట ఆ బాలుడిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది.

# ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి



**విశాఖపట్నం, అక్టోబర్ 14 ( మనం న్యూస్ ):** జిల్లాలోని ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సజావుగా సాగేలా గుర్తింపు పొందిన వివిధ పార్టీల నేతలు, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని విశాఖ సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. రానున్న జీవీఎంసీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం సాయంత్రం కొబ్బరితోట ప్రాంతంలో టూటౌన్ సీఐ బి. అప్పలనాయుడు ఆధ్వర్యంలో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజాస్వామ్య రక్షణకు ఓటర్లు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. కొబ్బరితోట ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని సీపీ తెలిపారు. రౌడీ షీటర్ల కదలికలపై పూర్తిస్థాయిలో నిఘా ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతీఒక్కరు ఎన్నికల నియమావళి ప్రకారం వ్యవహరించాల్సి ఉంటుందని సీపీ శంఖబ్రత బాగ్చి తెలిపారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసినా లేదా ప్రలోభ పెట్టాలని చూసినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సీపీ సూచించారు. ఈ సమావేశంలో ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ కే లక్ష్మణమూర్తి, టూటౌన్ సీఐ అప్పల నాయుడు, ఎస్ఐలు మన్మధరావు, శ్రీలక్ష్మి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.